అడల్ట్స్ ఓన్లీ కథ

# మోజు-ప్రేమ

''మావారు ఊరెళ్తున్నారు. వారం రోజులు రారు. రేపటి నుండి అర్ధలీటరు పాలు చాలు'' పాలవాడితో చెపుతోంది భావన. అలా చెపుతుంటే ఓరగా తనకేసి చూడడమూ గమనించాడు సతీష్.

'పలుకులు పాలవాడికి-పిలుపులు మీకు' అన్న సంజ్ఞ ఏదో ఆ మాటల్లోనే ధ్వనించినట్లనిపించింది అతడికి. అందుకే ఒక్కసారిగా ఎగిరి గంతేయాలన్న కోరికా కలిగింది. కానీ తనను తాను సంభాళించుకుంటూ అక్కడే నిలబడి పోయాడు.

పాలు పోయించుకున్నాక భావన అతడిని చూసి చిరునవ్వు నవ్వి లోపలికెళ్ళిపోయింది.

సతీష్ ఇంట్లోకి నడిచాడు. ఏదో తెలియని ఆనందం అతడిని ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. మరేదో భావం మనసును మరెక్కడికో తీసుకెళ్తోంది.

భావన తమ ఫ్లాట్‌కి ఎదురు ఫ్లాట్‌లో దిగి ఆరునెలలయ్యింది. ఈ ఆరు నెలలూగా తను ఆమెను గమనిస్తూనే వున్నాడు. తనను చూడగానే ఆమె మాటలు, చేష్టలలో అదో రకమైన మార్పు కనిపిస్తుంది. ఓరగా చూస్తుంది. వంకరగా నవ్వుతుంది. సిగ్గుపడుతుంది. పైట అనవసరంగా సర్దుకుంటుంది. అవన్నీ చూసాక ఆమె మీద ఓ అభిప్రాయం ఏర్పడటం, ఆమె నుండి మరేదో ఆశించటంలో తప్పేముంది? ఆమెకూ ఇప్పుడు అందుకు అనుకూల పరిస్థితే వచ్చినట్టుంది.

''ఏమండీ కాఫీ..''

అతడు ఈ లోకంలోకి వచ్చాడు. ఎదురుగా నిలబడి వున్న శ్రీమతికేసి చూసాడు.

తన భార్య ప్రతిమ పెళ్ళైన కొత్తలో చాలా అందంగానే కనిపించేది. ఈ ఏడేళ్ళ కాపురంలో ఆమెలో చాలా మార్పులొచ్చాయి. మనిషి బాగా లావయ్యింది. అందంగా కనిపించాలనే ఆలోచన అస్సలు లేకుండా పోయింది. అందువల్లే తనకు ఇప్పుడిప్పుడే పొరుగింటి పుల్లకూర మీదకు మనసుపోతోంది.

సతీష్ ఆమె చేతిలో నుంచి కాఫీ గ్లాసు అందుకున్నాడు ''త్వరగా స్నానానికి రెడీ చెయ్యి నేను ఆఫీసుకి వెళ్ళాలి''

''అలాగేనండి'' తలాడించి, వడివడిగా వంటగది వైపు వెళ్ళిపోయింది ప్రతిమ.

'అందం ఇచ్చే ఆనందం విషయంలో వదిలేస్తే, మిగిలిన అన్ని విషయాలలో తను ఆమెను మెచ్చుకునే తీరుతాడు. తనకు ఏ లోటు రాకుండా చూసుకుంటుంది. అడగకముందే అన్నీ అమరుస్తుంది. అడిగిన తర్వాత అస్సలు ఆలస్యం చేయదు. ఎంత ఆలస్యంగా ఇంటికి వచ్చినా, విసుక్కోకుండా ఎదురుచూస్తుంది. అర్ధరాత్రైనా కలిసి భోం చేయడానికే ఇష్టపడుతుంది. తన మీద ప్రేమాభిమానాలు కలిగి వుండడమే కాదు, ఇంటిని చక్కగా సరిదిద్దుకుంటుంది' మనసులోనే అనుకున్నాడు.

అంతలోనే మనసు తిరిగి భావన మీదకు మళ్ళింది. 'భావనది అందమైన ముఖం..ముఖ్యంగా ఆ కళ్ళు చేపపిల్లల్లా కదలాడుతున్నట్టు, ఆకర్షిస్తుంటాయి. మరీ సన్నమూ కాదు, లావూ కాదు. వయసు ముప్ఫయ్ వున్నా, పాతికేళ్ళలోపు వున్నట్టుగానే కనిపిస్తుంది. నిగనిగలాడే సొగసులో,.తీర్చిదిద్దినట్టుండే వంపులు, ఆకట్టుకునే ఎత్తుపల్లాలు... అనుమానం లేదు. తనకేసి ఓసారి చూసినవారు, మరోసారి చూసి 'మంచి అందగత్తే' అనుకోకుండా వుండలేరు.


అలాంటి అందగత్తే, ఇప్పుడు తననే ఆకట్టుకునే ప్రయత్నం చేస్తుందంటే, తనను మించిన అదృష్టవంతుడు మరెవరుంటారు? కానీ..కళ్ళతోనే సాగే పలకరింపులను పడక వరకూ తీసుకెళ్ళేదెలా? ఇందుకు తన ప్రయత్నమూ వుండాలి! ఆపైన ఆమె సహకరించాలి. సో! ఇప్పుడేం చేయాలి. ఎలా అప్రోచ్ కావాలి...?'

కాఫీ త్రాగడం పూర్తయ్యింది. కప్పు కిందపెడుతుంటే వంటగదిలో నుండి పిలుపు వినిపించింది. ''ఏమండీ! స్నానానికి నీళ్ళు రెడీ చేసాను''

అతడు భావన గురించి ఆలోచిస్తూనే స్నానం ముగించి, టిఫిన్ చేసి, ఆఫీసుకి కదిలాడు.

★ ★ ★

ఆఫీసు నుండి తిరిగొస్తున్నప్పుడే చూసాడు- భావన తలుపు దగ్గరే



జె. సునీల్

ఆమెను చూడగానే అప్పటివరకూ పడిన టెన్షన్ ఒక్కసారిగా తీసేసినట్టయ్యింది.

'ఈ సాయంత్రం ఆమెను ఎలా కలవాలి? ఎలా పలకరించాలని-ఉదయం నుండి తను ఆలోచిస్తూనే వున్నాడు. లక్కీగా ఆమె ఇంటికి వెలుపలే వుంది. కాదు..కాదు..తన కోసమే ఆమె వెయిట్ చేస్తోంది'

భావన కూడా అప్పుడే అతడిని చూసి నవ్వింది. అతడు ఆమెకు దగ్గరగా వెళ్ళాడు. ఏం మాట్లాడాలో అర్థం కాలేదు. ఏదో మాట్లాడాలి కాబట్టి ''బాగున్నారా?'' అన్నాడు.

జవాబుగా తలూపి ''మీ కోసమే ఎదురుచూస్తున్నానండి'' అందామె.

అతడి గుండె వేగం మెల్లగా పెరగసాగింది. 'ఆమె తన కోసమే ఎదురుచూస్తోందా? ఎందుకు?'

అడగకూడదనుకుంటూనే అడిగాడు. ''ఎందుకు?''

''మావారు ఊరెళ్ళారు. ఏవో పేపర్స్ పోస్ట్‌లో వచ్చాయి. ఇంగ్లీష్ నాకంతగా రాదు. ఆ పేపర్సేంటో చూసిపెడతారని'' అంటూనే ఆమె అటునిటు చూస్తోంది. తమనెవరూ చూడడం లేదని నిర్ధారణ చేసుకుంటున్నట్టు అతడికి అర్థమయింది.

''మరి పేపర్స్ ఇవ్వండి''

''రండి..లోపలికి..''

ఆమె తలుపు తెరిచింది. అటునిటు చూసి, అతడూ లోపలికి నడిచాడు.

''కూర్చోండి''

అతడు ఆమె చూపించిన సోఫాలో కూర్చున్నాడు.

''ఏం తీసుకుంటారు?'' ఆమె నవ్వు అదోలా వుంది.

దాంతో అతడికి ధైర్యం వచ్చింది. ''మీ అందమైన చేత్తో ఏమిచ్చినా తీసుకుంటాను'' అతడూ నవ్వేసాడు.

ఈసారి ఆమె పెద్దగా నవ్వింది. ''భలే వారే!...సరే! జ్యూస్ పట్టుకొస్తాను. చల్లగా తాగుదురు'' ఆమె ఫ్రిజ్ వైపు అడుగులేస్తుంటే లయబద్ధంగా కదులుతున్న పిరుదులకేసి అతడు ఆబగా చూసాడు.

ఇక ఆలస్యం చేయకుండా ఒక్క అంగలో వెళ్ళి, ఆమెను వెనుక నుండి వాటేసుకుని ముద్దులతో ముంచెత్తి, హద్దులు చెరిపేస్తూ ఆక్రమించి, ఆనందపు లోకాలలోకి తీసుకెళ్ళి పోవాలని వుంది.


అతికష్టం మీద తనను తాను కంట్రోల్ చేసుకుంటున్నాడు.

ఆమె ఫ్రిజ్ తెరిచింది. లోపలి నుండి బాటిల్ తీయడానికి ముందుకు వంగింది. అసలే బరువైన ఎదసంపద కావడంతో, పైట ఆ చోట నిలువలేక జారింది. అతడి కళ్ళు పెద్దవయ్యాయి.

ఆ బాటిల్ తీసి, రెండు గ్లాసుల్లో డ్రింక్ పోసింది. రెండు చేతుల్లో రెండు గ్లాసులు పట్టుకుని అతడి ముందుకు వచ్చి ఒకటి అందించింది.

## యాభయ్యేళ్ల ఊర్మిళ!!

ఏంటీ అనుకుంటున్నారా? మరేం లేదు, యాభయ్యేళ్లు పైబడిన వయసుగల పాత్రలో నటించబోతోంది ఇంకా నలభైల్లోకి కూడా రాని ఊర్మిళ. దాదాపు పాతికేళ్ల క్రితం వచ్చిన 'కర్జ్' సినిమా రీమేక్‌లో ఊర్మిళ నటిస్తోంది. పాత కర్జ్‌లో సిమీ గరేవాల్ ధరించిన పాత్రని కొత్త చిత్రంలో ఊర్మిళ చేత చేయిస్తున్నాడు దర్శకుడు సతీష్ కౌశిక్. పేరుకి యాభై ఏళ్లు పైబడిన పాత్రే అయినా గ్లామరస్ గెటప్‌లో వుంటుంది. అందుకనే నేను ఒప్పుకున్నాను అంటోంది ఊర్మిళ.



అతడు అందుకున్నాడు. ఆమె ఎదురుగా కూర్చున్నాక, తనకు తెలిసినా తెలియనట్టే అడిగాడు. ''మీ పాప కనిపించడం లేదు. సమ్మర్ హాలీడేస్‌కి ఊరెళ్ళిందా?''

''అవునండీ! వాళ్ళ అమ్మమ్మ ఊరెళ్ళింది. ఓ పదిరోజులు అక్కడే వుంటుంది''

ఆ తర్వాత మరేం మాట్లాడాలో అతడికి అర్థం కాలేదు. ఆమెలోనూ ఏదో తెలియని బిడియం మాట పెగలకుండా అడ్డుపడుతోంది. నిజమే! మనసులో 'మరేదో భావం' కదలాడుతుంటే, అనువైన చోట, మరెవ్వరూ కనిపించకుంటే, మాట రావడం కష్టమే!

డ్రింక్ తాగుతూనే ''మరి..పోస్ట్‌లో వచ్చిన పేపర్స్ ఇస్తారా?'' అడిగాడు.

''ఒక్క నిముషం..'' ఆమె గ్లాస్ చేతిలో పెట్టుకునే టి.వి.వైపు వెళ్ళింది.

అక్కడ వెతుకులాడింది. అంతలోనే ముఖం క్వశ్చన్ మార్క్‌లా పెట్టి బెడ్‌రూమ్ వైపు అడుగులేసింది. ఒక నిముషం తర్వాత వచ్చాక ''ఆ పేపర్స్ ఎక్కడ పెట్టానో గుర్తుకు రావడం లేదండీ'' చెప్పింది.

'తనను ఇంట్లోకి పిలవడానికి కారణమైన పేపర్స్, ఎక్కడో పెట్టి మరచిపోవడమేమిటో? ఈ వ్యవహారం అనుమానంగానే వుంది. కాదు తనకు అనుకూలంగానే నడుస్తోంది' మనసులోనే సంబరపడ్డాడు సతీష్.

ఆమె అడగకలేక అడిగినట్టు ''పోనీ..కాసేపాగి వస్తారా? ఈలోపు నేను వాటిని వెతికి వుంచుతాను'' అంది.

'నాక్కావలసిందీ అదే...' అనుకుని ''అలాగేనండి! భోంచేసి రిలాక్స్‌డ్‌గానే వస్తాను'' చెప్పాడు అతడు.

సతీష్ లేచి తలుపు దగ్గరగా వెళ్ళాక వెనుకనుంచి వినిపించింది. ''మీరు వెళ్ళేప్పుడు, వచ్చేప్పుడు ఎవ్వరూ చూడకుండా చూసుకోండి..ముఖ్యంగా మీ శ్రీమతి''

అతడు ఆగి వెనుకకు తిరిగి ఆమె ముఖంలోకి చూసాడు. 'మీ మనసులోని భావం నాకర్థమయ్యింది' అన్నట్టుగా చిలిపిగా చూసి బయటకు నడిచాడు.

ఇంటికి చేరుకుని తన పనులు తను చేసుకుంటున్నా, మనసు మనసులో లేదు.

భోంచేసి ఎప్పుడెప్పుడు బయటపడుదామా? అన్న తొందర ఎక్కువయ్యింది. తన పరధ్యాస, కంగారు ప్రతిమ కూడా గుర్తించినట్టే వుంది. ''ఏమిటండీ! ఏదో కంగారుగా కనిపిస్తున్నారు''

అతడు నిజంగానే కంగారుపడ్డాడు.

''కంగారు..కంగారేంటి? భోంచేసి బయటకు వెళ్ళాలి. ఆఫీసుకి సంబంధించి చిన్న మీటింగ్ వుంది. దాని గురించే ఆలోచిస్తున్నా''

''మీరిప్పుడు బయటకెళ్ళాలా? ఎందుకు?'' ఆమె ఆశ్చర్యంగా చూసింది.

ఆ విషయమూ అప్పుడే గుర్తుకొచ్చింది. ''అరరే! నీకా విషయమే చెప్పలేదు కదూ? ఆఫీస్ ఆడిటింగ్‌కి సంబంధించి మా కంపెనీ ఛైర్మన్‌గారితో మీటింగ్ వుంది. ఆ విషయం నీకు చెప్పాలనుకుంటూనే మరచిపోయాను. ఛైర్మన్‌తో మీటింగ్ కదా? ఏం చెప్పాలి, ఎలా మాట్లాడాలి.. అన్న ఆలోచనల్లో వున్నాను. అందుకే అలా..'' చివరికి నసిగాడు.

ప్రతిమ భర్తకేసి అదోలా చూసింది.

అతడు ఆ చూపులు గమనించినా, గమనించనట్టే తన పని చేసుకుని, భోంచేసి రాత్రి తొమ్మిదింటికి ఇంట్లోంచి బయటపడ్డాడు. ప్రతిమ ఇంటి ముందు నిలబడి తలుపు తట్టాడు. అతడి కోసమే ఎదురు చూస్తున్నట్టు, క్షణం ఆలస్యం లేకుండా తలుపు తెరుచుకుంది.

సతీష్ లోపలికి వెళ్ళగానే భావన అడిగింది ''ఎవరూ చూడలేదు కదా?''

''లేదు'' అంటూనే ఆమెకేసి చూసాడు. భావన తెల్లచీర కట్టింది. తలలో మల్లెపూలు తురిమింది. అప్పుడే స్నానం చేసిందేమో సబ్బు తాలూకూ సువాసనకు పూల పరిమళం కలసి ముక్కు పుటాలను తాకుతోంది. ఆమెను అలా చూడగానే శోభనం పెళ్ళికూతురులా అనిపించింది. అతడు గుటకలు మింగాడు.

''కూ..కూర్చోండి..'' ఆమెకూ మాటలు తడబడ్డాయి.

''ప..పర్వాలేదు. పేపర్..'' ఈ సమయంలో అనకూడని మాట అనుకుంటూనే వచ్చిన విషయమంటూ గుర్తుచేసాడు.

''అది..అది..బెడ్‌రూమ్‌లో ఎక్కడో పెట్టాను. కనిపించలేదు''

ఆమె మాట పూర్తికాకముందే అతడు అన్నాడు. ''పోనీ ఇద్దరం కలసి వెతుకుదామా?''

అతడి నుండి అలాంటి రెస్పాన్సే ఎదురుచూస్తున్నట్టు ''రండి మరి'' అందామె ఉత్సాహంగా.

సతీష్ ఆమె వెంట బెడ్‌రూమ్‌లోకి నడిచాడు.

బెడ్ పక్కనే వున్న డ్రెస్సింగ్ టేబుల్ దగ్గర వంగి, దాని సొరుగులు లాగి చూస్తోంది భావన. ఆమె అలా వెతుకుతూనే అద్దంలో తననే పరిశీలించడమూ గమనించాడు.

ఆమె ఏం కోరుకుంటుందో అర్థమయ్యాక, తనకూ కావలసిందీ అదేనని అనిపిస్తున్నప్పుడు ఇక ఆలస్యం చేయడం అవివేకమనిపించింది. అందుకే ధైర్యం తెచ్చుకుని ఓ అడుగు ముందుకేసాడు.

సరిగ్గా అదేక్షణం, ఆమె వెతకడం పూర్తిచేసి నిలబడి వెనుతిరిగింది. అలా తిరగడంతో అతడికి అతి దగ్గరయ్యింది. ఇద్దరూ ఎదురెదురుగా వున్నారు. ఒకరి కళ్ళల్లోకి మరొకరు చూసుకున్నారు. ఒకరి వేడి నిట్టూర్పులు మరొకరిని తాకాయి. తమ స్థితి పరిస్థితి అర్థమయ్యాక ఇక ఆగలేనట్టు మరికాస్త ముందుకు జరిగారిద్దరూ.

అప్పుడు కదిలాయి అతడి చేతులు, క్షణాల్లో ఆమెను చుట్టేసి దగ్గరగా లాక్కుని, వీపంతా తడిమేయసాగాయి.

ఆ హఠాత్ పరిణామానికి ఆమె బిత్తరపోలేదు. కోరిందే జరిగిందన్న ఆనందంతో తన చేతులనూ అతడి చుట్టూ పెనవేసింది.

సతీష్ ఆమె మెడ మీద, ముఖం మీద ముద్దుల వర్షం కురిపిస్తూనే, ఆమెను తనలో కలిపేసుకోవాలన్నంత ఆత్రంగా కౌగిలి బిగిస్తున్నాడు. అతడి కుడికాలు పైకి ఆమె పిరుదుల వెనుకకు చేరింది.

అప్పటికే ఈ ప్రపంచం మరచి మరేదో లోకం చేరిన స్థితిలో, అతడు చప్పున ఆమెను బెడ్ మీదకు లాగాడు. ఇద్దరూ బెడ్‌కి అడ్డంగా పడ్డారు. పక్కనే వున్న ఆమెను అతడు తన పైకి లాక్కుని చెవిలో గొణిగాడు ''నేను అదృష్టవంతుడ్ని''

ఆమె ఆ స్పర్శాసుఖం తాలూకూ ఆనందం అనుభవిస్తూనే పలికింది- ''మావారు దురదృష్టవంతుడు''

భావన ఏమన్నదో అతడికి అర్థం కాలేదు. మరేమీ ఆలోచించనివ్వని ఆ స్థితిలో కూడా అతడు కాస్త ముఖం పక్కకు తిప్పి, ఆమె కళ్ళలోకి చూసాడు.

ఆమె ఆ చూపులను గమనించింది. ఆ స్థితిలో భర్త ప్రస్తావన ఇష్టంలేనట్టు ముఖం అదోలా పెట్టింది. కానీ అంతలోనే మనసు మార్చుకున్నట్టు, బలవంతంగా పెదాల మీదకు నవ్వు తెచ్చుకుని చెప్పింది. ''నాకు మావారంటే కోపం..ఆయన మీద కోపంతోనే నేనీ తప్పు చేస్తున్నాను''

అతడు తన చేతుల పట్టు సడలించాడు. 'అంటే గత ఆరు నెలలుగా ఆమె తనకేసి అదోలా చూడడం, ఈరోజు ఆహ్వానించి, అర్పించుకోవడం వెనుక వున్నది- తన మీద ఇష్టం కాదు. అలాగని ఆమె మనసులో కోరికా లేదు. కేవలం మరొకరి మీద వున్న కోపం, కసి.. ఇలా ప్రతీకారం తీర్చుకోమని రెచ్చగొడుతున్నాయి. మరిప్పుడు తను ఆమె తాలూకూ నెగటివ్ భావోద్వేగాలను అవకాశంగా మార్చుకోడం ఎంతవరకూ సబబు?'

సతీష్ ప్రశ్నించాడు. ''మీవారంటే నీకెందుకు కోపం?''

''ఈ స్థితిలో ఆ ప్రశ్న అవసరమా?'' ఆమె వెంటనే అడిగింది.

''తనువులు కలిసే ముందు ఒకరి గురించి మరొకరు తెలుసుకోవడం మంచిదేగా?''

ఆమె దీర్ఘంగా నిశ్వసించింది. ''ఈమధ్య తను నన్నస్సలు పట్టించుకోవడం లేదు. ఎప్పుడూ క్యాంపులంటూ ఊళ్ళు పట్టుకు తిరుగుతున్నాడు''

''ఆయన సంపాదిస్తున్నది మిమ్మల్ని సంతోష పెట్టాలనేగా?''

''నా అందం తగ్గిపోయిందనీ అంటున్నాడు. బహుశా బయట తిరుగుళ్ళు అలవాటయ్యాయేమో?''

''ఇది మీ అనుమానమేమో! ఇందుకు ఆధారాలున్నాయా?''

''ఆధారాలేమీ లేవు. ఇది నా అనుమానం. ఆయన నన్ను పట్టించుకోకపోవడం, నా కోరికలను గుర్తించకపోవడం చూసి అలా అనుకుంటున్నాను''

సతీష్ ఆమె తనువు మీదున్న తన చేతులు తొలగించాడు. పది సెకనులపాటు అలా ప్రశాంతంగా వుండిపోయాక, లేచి నిలబడ్డాడు. అతడికి ఆ క్షణం తన భార్య ప్రతిమ కళ్ళ ముందు కదలాడింది. ఏదో తెలియని అపురూపమైన భావం మనసంతా నిండింది.

అతడలా లేచి నిలబడడంతో ఆమె కంగారుగా చూస్తూ అడిగింది. ''ఎందుకలా లేచిపోయారు?''

''నా తప్పేమిటో తెలిసింది''

''తప్పా?'' ఆమె చెదిరిన పైట, పిక్కల పైదాకా తొలగిన చీర సర్దుకునే ప్రయత్నమూ చేయలేదు. ఇంకా ఆమె ఆ మూడ్‌లో నుండి బయటకు రాలేదు. స్వర్గం అంచుల వరకూ వెళ్ళి, వెనుతిరిగి రావడం ఇబ్బంది కలిగించినా, తిరిగి స్వర్గం చేరుకోబోతున్నామన్న ఉత్సాహం కదలాడుతూనే వుంది.

''అవును! నాకూ భార్యాబిడ్డలున్నారు. అనుభవంతో చెపుతున్నాను. 'కోరిక' అనేది మోజుకి సంబంధించినది. 'ప్రేమ' అనేది అనుబంధంతో కూడి వుంటుంది. భార్యాభర్తల మధ్య మోజు కొద్దిరోజుల వరకే! ఆ తర్వాత అది ప్రేమగా రూపుదిద్దుకుంటుంది. అనుబంధం వున్నప్పుడే బాధ్యత పెరుగుతుంది. తన కోరిక, మోజు పక్కన పెట్టి తన బాధ్యతలు నిర్వర్తించడంలో భర్త లీనమవుతాడు. కానీ భార్య ఇంకా కోరిక, మోజు దగ్గరే ఆగిపోతే..ఇదిగో! ఇలాంటి అపార్థాలే మొదలవుతాయి. ఈ నిజం నాకూ ఇప్పుడే తెలిసింది. బాధ్యతలు మోస్తూ తనను తాను మరచిన నా భార్యకు నామీద వున్న ప్రేమను ఇప్పుడే గుర్తించాను. అందుకే...వె..ళ్ళి..పో..తు..న్నా..ను'' అతడు బెడ్‌రూమ్‌లోనుండి బయటకు నడిచాడు.

☆